క్లుప్తంగా

పౌష్టికాహార ప్రదర్శన

పలాస: బొడ్డపాడు సచివాలయం వద్ద మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహారాన్ని ప్రదర్శించారు. ప్రజలకు పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు. స్థానికంగా లభించే ఆహార పదార్థాలతో చక్కని, రుచికరమైనవి తయారు చేసి వాటిని ఆరగిస్తే ఆరోగ్యానికి మేలు చేస్తోందని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బొడ్డపాడు, మామిడిపల్లి అంగన్‌వాడీ కార్యకర్తలు ఉర్నాన దమయంతి, మామిడి తులసి, ఆశవర్కర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ

పలాస: బొడ్డపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 18 మంది విద్యార్థులకు కంటి అద్దాలను మంగళవారం పంపిణీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా 70 మందికి వైఎస్సార్ కంటి వెలుగు కింద నేత్ర పరీక్షలు చేశారు. వీరిలో 48 మందికి అద్దాలు అవసరమని వైద్యులు గుర్తించారు. వీరిలో ప్రస్తుతం 18 మందికి ఎంపీడీవో ఎస్.రమేష్‌నాయుడు చేతులు మీదుగా అద్దాలను అందజేశారు. మిగిలిన వారికి త్వరలోనే అందజేస్తామని పలాస నేత్ర వైద్యాధికారి రోణంకి వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో బొడ్డపాడు సర్పంచ్ తామాడ మదన్, ఎంపీటీ సభ్యుడు మద్దిల పాపారావు, పంచాయతీ విస్తరణాధికారి మెట్ట వైకుంఠరావు, రెంటికోట పీహెచ్‌సీ ఫార్మాసిస్టు బోనెల గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి మీనాకుమారి, వైఎస్సార్‌సీపీ బొడ్డపాడు గ్రామ అధ్యక్షుడు ధనరాజు, మాజీ సర్పంచ్ బొడ్డు సుధాకర్ పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు పంపిణీ

కాశీబుగ్గ: సున్నాదేవి పంచాయతీలోని పలువురికి మంజూరైన కొత్త పింఛన్లను పలాస జెడ్పీటీసీ సభ్యుడు మచ్చ రత్నాలు మంగళవారం పంపిణీ చేశారు. రామక్రిష్టాపురం, గురుదాసుపురం, సున్నాదేవి ప్రాంతానికి చెందిన ముగ్గురేసికి పింఛన్లను అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకుడు మచ్చ ధనరాజు, నాయకులు గర్తం వాసుదేవరావు, శశి, వలంటీర్ పద్మావతి ఉన్నారు.

20 బెంచీలు ఏర్పాటు

కాశీబుగ్గ: పెదంచల పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం బెంచీలను ఏర్పాటు చేశారు. పంచాయతీ సర్పంచ్ ఒడిశి రామారావు ఆధ్వర్యంలో మరదరాజపురం, జగన్నాథపురం గ్రామాల్లో సుమారు 20 విశ్రాంత సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. రెండో విడతలో పంచాయతీ పరిధిలో ఉన్న పెదంచల, నవర రామక్రిష్టాపురంలో కూడా వీటిని ఏర్పాటు చేస్తామన్నారు.

నువ్వలరేవులో పారిశుద్ధ్య పనులు

వజ్రపుకొత్తూరు రూరల్: నువ్వలరేవులో మంగళవారం పంచాయతీ కార్యదర్శి అదిల్ షా పర్యవేక్షణలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన రహదారులు, కూడళ్లు, బస్ స్టాండ్, గ్రామ సచివాలయ,పాఠశాల పరిసరాలలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలిగించారు.

పంచాయతీ ఈవోపై వలంటీర్ల ఫిర్యాదు

కోటబొమ్మాళి: స్థానిక మేజర్ పంచాయతీకి చెందిన పలువురు గ్రామ వలంటీర్లు పంచాయతీ ఈవో చింతాడ శ్రీనివాసరావుపై ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. తామంతా విధులు సక్రమంగా నిర్వహిస్తున్నప్పటికీ 18 మంది వలంటీర్లు విధులకు హాజరు కావడంలేదంటూ ఈవో గత నెల జీతాలలో కోత విధించారని, తగు దర్యాప్తుచేసి తమకు న్యాయం చేయాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో వద్ద ప్రస్తావించగా.. ఈ ఘటనపై త్వరలో విచారణ చేసి ఈవో, వలంటీర్లతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు.

5న లలితకళారంజని సత్కారాలు

కాశీబుగ్గ: కాశీబుగ్గ మున్సిపాలిటీ ఓంశాంతి భవనం దివ్యజీవన సంఘం ఆవరణలో ఈనెల ఐదో తేదీన అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. లలితకళారంజని 162వ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు సత్కారాలు చేపడతామన్నారు.

వాహనాల తనిఖీ

కాశీబుగ్గ: బహిరంగంగా మద్యం తాగి వాహనాలు నడిపే వారిని గుర్తించి అలాంటివారిపై కేసులు నమోదు చేస్తామని కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఎస్సై ఎస్‌కే ఖాదర్‌బాషా అన్నారు. మున్సిపాలిటీ ప్రాంతాలలో మంగళవారం రాత్రి పలు చోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. అనంతరం కాశీబుగ్గ బీచ్‌రోడ్డు కూడలివద్ద బ్రీత్ ఎనలైజర్‌లతో తనిఖీలు చేపట్టగా ఆరుగురు పట్టుబడ్డారు.

గుండెపోటుతో హెచ్‌ఎం మృతి

ఇచ్ఛాపురం రూరల్: డొంకూరు ప్రాథమిక పాఠశాలలో ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంగా పనిచేస్తున్న అరసాడ అశోక్ కుమార్ (55) గుండెపోటుతో మృతి చెందారు. కాశీబుగ్గ-పలాస మున్సిపాలిటీ పరిధిలోని తాళభద్ర గ్రామానికి చెందిన ఈయన అనారోగ్యంతో రెండు రోజులు సెలవు పెట్టి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. మంగళవారం రాత్రి ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. ఆయకు భార్య రత్నంతో పాటు కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈయన మృతిపై మృతికి మండల విద్యాశాఖాధికారి కురమాన అప్పారావు, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, సర్పంచ్ బుడ్డ కళ్యాణ్ సంతాపం తెలిపారు.

ఊరూరా వైద్యం

ఊరూరా వైద్య సేవలు ప్రజలకు చేరువయ్యాయి. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలకు ప్రజలు భారీగా తరలివస్తున్నారు. వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు కొంతమందికి మెరుగైన వైద్యం అవసరమని గుర్తించి పెద్ద ఆస్పత్రులకు సిఫార్సు చేస్తున్నారు. టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


నందిగాం: దేవుపురంలో రక్త పరీక్షలకు బారులు తీరిన స్థానికులు


మందస: చిన్నకోస్టాలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు


నందిగాం: దేవుపురంలో రోగులకు మందులు అందజేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్


కోటబొమ్మాళి: వాండ్రాడలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు


వజ్రపుకొత్తూరు: అమలపాడులో పేర్లు నమోదు చేయించుకుంటున్నరోగులు


ఇచ్ఛాపురం రూరల్: తేలుకుంచి వైద్య శిబిరంలో బీపీ చెక్ చేయించుకుంటున్న సమన్వయకర్త పిరియా సాయిరాజ్




కాశీబుగ్గ: సూదికొండలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు, కమిషనర్ నాగేంద్రకుమార్


సంతబొమ్మాళి: భావనపాడులో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి


కవిటి: లండారపుట్టుగలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు


సోంపేట: బారువలో వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు


సంతబొమ్మాళి: భావనపాడులో రోగులకు మందులు అందజేస్తున్న కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్


కంచిలి: పురుషోత్తపురం గ్రామంలో వైద్యశిబిరంలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న సిబ్బంది


టెక్కలి: రావివలసలో మందుల వివరాలను తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మంజు

ఇంటి వద్దే వైద్య పరీక్షలు



నా వయస్సు 65 ఏళ్లు. పదేళ్ల నుంచి కిడ్నీ వ్యాధి ఉంది. అంతకుముందు సుగర్, బీపీతో బాధపడ్డారు. గతంలో వైద్యం కోసం చాలా ఇబ్బందులు పడ్డాను. ప్రస్తుతం ఇంటి వద్దకే ఏఎన్‌ఎంలు వచ్చి వైద్యపరీక్షలు చేశారు. బొడ్డపాడులో నిర్వహించిన వైద్య శిబిరం వద్దకు వలంటీరు, ఆశ వర్కరు తీసుకొని వెళ్లారు. అక్కడ మందులు ఇచ్చారు. ఆరోగ్యం మెరుగుపడింది.

– జడ్డే కూర్మమ్మ, మూత్ర పిండాల వ్యాధిగ్రస్తురాలు, మామిడిపల్లి, పలాస మండలం

చక్కని అవకాశం



ఇప్పటి వరకు ఇచ్ఛాపురం వెళ్లి డబ్బులు చెల్లించి ప్రైవేటు వైద్యుల వద్ద వైద్యం చేయించుకునేదాన్ని. తొలిసారిగా ఊర్లోకే ఇంత మంది వైద్యులు వచ్చి అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. దీన్ని చక్కని అవకాశంగా భావిస్తున్నా. మనుమడు జగన్‌మోహన్‌రెడ్డికి మా ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయి.

– మేరుగు యశోధ, వృద్ధురాలు, తేలుకుంచి, ఇచ్ఛాపురం మండలం

చాలా సంతోషంగా ఉంది



జగనన్న ఆరోగ్య సురక్ష పేరున గ్రామాల్లోనే వైద్య శిబిరాలను నిర్వహించి వైద్య పరీక్షలు చేయడం సంతోషంగా ఉంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ఉచితంగా మందులు అందజేస్తున్నారు.

–కటారి బోదమ్మ, యు.గెద్దలపాడు, కంచిలి మండలం


కంచిలి: పురుషోత్తపురంలో కళాజాతా ప్రదర్శన ఇస్తున్న కళాకారులను సన్మానిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ రామారావు

ప్రజలతో మరింత మమేకం

- టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి



మాట్లాడుతున్న దువ్వాడ వాణి

టెక్కలి: అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి చెప్పారు. గ్రామాల్లో ప్రజా సమస్యలను తెలుసుకుని వారితో మమేకం కావడానికి పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు వెల్లడించారు. టెక్కలిలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజల ఆరోగ్యానికి మరింత భరోసా కల్పించేందుకు నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. అలాగే 'వై నీడ్ ఏపీ సీఎం' కార్యక్రమాల కోసం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులంతా సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. మొదటగా కోటబొమ్మాళిలో బుధవారం మండల స్థాయి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా టెక్కలి నియోజకవర్గానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఒక్కో సచివాలయానికి 40 లక్షల రూపాయలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేశారని వెల్లడించారు. కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేసి జైలు జీవితం అనుభవిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబుకు మద్దతుగా ఆ పార్టీ నాయకులు చేస్తున్న నిరసన కార్యక్రమాలకు ఎక్కడా ప్రజల నుంచి స్పందన లేదన్నారు. సమావేశంలో ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, సర్పంచ్‌లు నాయకులు జి.మోహన్‌రెడ్డి, ఎల్.సంజీవరావు, ఎస్.అప్పలస్వామి, జి.నాగభూషన్, ఎం.భాస్కర్ రెడ్డి, ఎస్.జనార్దన్, డి.లోకేశ్వర్‌రెడ్డి, ఎస్.వెంకటరమణ, బి.రాజేష్ ఉన్నారు.

సాయిరాజ్ పరామర్శ

ఇచ్ఛాపురం రూరల్:

మండపల్లి సర్పంచ్ పిట్ట శశిరేఖ భర్త మామయ్యరెడ్డి ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నారు. దీంతో అతన్ని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ మంగళవారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు ఆశి పురుషోత్తమరెడ్డి, సాలిన ఢిల్లీరావు, ఆశి కృష్ణారెడ్డి, కౌన్సిలర్ బి.జగన్, రాంపత్ని చిట్టిబాబు ఉన్నారు.


మామయ్యరెడ్డిని పరామర్శిస్తున్న సాయిరాజ్

ఇచ్ఛాపురం: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యువకుడు చిడిపోతు దిలీప్ కుటుంబ సభ్యులను సాయిరాజ్ పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా సాయం చేయడానికి కృషి చేస్తానని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమం వర్తింపు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో దువ్వాడ వాణి

టెక్కలి:

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పాలనతో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి గ్రామ సచివాలయాలు, వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు చేరువవుతున్నాయని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. లింగాలవలస పంచాయతీ సార్లిగాం, సతివాడ, సన్యాసిపేట, హరిపురం, సవరసార్లిగాం తదితర గ్రామాల్లో మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గడచిన నాలుగున్నరేళ్ల పాలనలో ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, ఎంపీటీసీ సభ్యురాలు గురుబెల్లి శ్రీలత, వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ దువ్వాడ హైందవి, జి.కమలాకర్, ఆర్.శ్రీరామ్మూర్తి, టి.రమేష్, ఆర్.లక్ష్మీనారాయణ, ఆర్.శ్రీనివాస్, డి.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.


బ్రోచర్లను అందజేస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

విద్యార్థినులకు దుస్తులు వితరణ


విద్యార్థినులకు దుస్తులు అందజేస్తున్న దృశ్యం

టెక్కలి రూరల్: మేఘవరం పంచాయతీ పరిధి భీంపురం బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు సరస్వతి బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం దుస్తులను వితరణ చేశారు. సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు రామమని రమేష్ కుమార్, రమేష్ మిశ్రోలు మాట్లాడుతూ.. భౌతిక శాస్త్రాన్ని ఆధారంగా చేసుకుని పాఠ్యాంశాలు వివరిస్తూ చంద్రయాన్-3 ప్రయోగ విశ్లేషణను పిల్లలకు వివరించారు.

మట్టి ద్రావణం తయారీపై అవగాహన

కంచిలి: ప్రకృతి వ్యవసాయ విధానంలో మట్టి ద్రావణం తయారీపై అంపురం యూనిట్‌లో బొగాబెణి పంచాయతీ జెన్నాగాయి గ్రామంలో రైతు తురాల ధనలక్ష్మి పంట పొలంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది స్థానిక రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. మండల యాంకర్ టి.శివానందం ఆధ్వర్యంలో సిబ్బంది మట్టి ద్రావణం తయారీని వివరించారు. ఐ.సి.ఆర్.పి.లు బి. పుష్పలత, విజయలక్ష్మి, ఎఫ్.ఎస్.ధనలక్ష్మి, లీడ్ ఫార్మర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌కు పోలవరం విద్యార్థులు

టెక్కలి: పోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు విలియమ్స్, పీఈటీ పి.జగదీష్ తెలిపారు. మంగళవారం విద్యార్థులను అభినందించారు. తైక్వాండో, జూడో, నెట్‌బాల్, రగ్బీ తదితర క్రీడల్లో విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌కు ఎంపికైనట్లు వెల్లడించారు.

నేడు నర్సింగపురంలో వైద్య శిబిరం

మందస:నర్సింగపురంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు చెప్పారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

లొద్దపుట్టిలో..

ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టి గ్రామ సచివాలయం పరిధిలో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని ఈదుపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రత్న ప్రదీప్ తెలిపారు.

మాకన్నపురంలో..

సోంపేట: మాకన్నపురం సచివాలయం పరిధిలో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని కొర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని బి.సౌజన్య తెలిపారు.

స్వామినాథన్‌కు ఘనంగా నివాళి


స్వామినాథన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మందస: వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన మార్పులను శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ తీసుకువచ్చారని పలువురు వక్తలు అన్నారు. హరిపురంలోని మార్పు గ్రంథాలయంలో స్వామినాథన్ చిత్రపటానికి మంగళవారం రైతు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. స్వామినాథన్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఆయన చేసిన ప్రయోగాలు, పరిశోధనలు, సిద్ధాంతాలు దేశానికి ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. ఆయన చేసిన కృషి ఫలితంగానే నేడు ఆహార కొరతలేకుండా దోహదపడ్డాయన్నారు. నూతన వంగడాల ఆవిష్కరణ, ఆయిల్ ఇంజిన్, బావుల తవ్వకం తదితర వ్యవసాయ పనులకు రుణాలను అందివ్వడానికి కృషి చేశారన్నారు. సంఘాల నాయకులు మట్ట ఖగేశ్వరరావు, మామిడి మాధవరావు, నల్ల హడ్డి, దాసరి శ్రీరాములు, తామాడ త్రిలోచన, సోమనాథం, చిత్త గున్నయ్య, కొమర వాసు, సింహాద్రి, రామారావు, వీరాస్వామి, ముకుందరావు పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వం:జెడ్పీ చైర్‌పర్సన్ విజయ


సాక్షి దిన పత్రికను చదువుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

సోంపేట: రాష్ట్రంలో పేదల ప్రభుత్వం నడుస్తోందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలన చేస్తున్నారన్నారు. గొల్లూరు సచివాలయం పరిధిలో సోమవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మంగళవారం ఉదయం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి టీ తాగి.. పత్రిక పఠం చేశారు. మహిళలతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలపై చర్చించారు. అనంతరం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని నిర్వహించారు. లబ్ధిదారులకు సంక్షేమాన్ని వివరించారు. అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందజేసిన ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఎంపీపీ నిమ్మన దాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్ రెడ్డి, సర్పంచ్ పిన్నింటి ఈశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు ఝాన్సీ, పార్టీ నాయకులు ఎం.రాజారావు, ఉదయ్ ఉన్నారు.

అభివృద్ధి పనులకు ప్రాధాన్యం


రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

కంచిలి: అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. తలతంపర-1 సచివాలయం పరిధిలో స్థానిక సర్పంచ్ జగబంధు దొలాయి అధ్యక్షతన గడప గడపకు నిధులు రూ.4.5 లక్షలతో చేపట్టనున్న సిమెంటు నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యుడు బృందావన్‌సాహు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, మండల కో-ఆప్షన్ సభ్యుడు అనాది దొలాయి, దుర్గాసి ధర్మారావు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కల్పించాలి

ఇచ్ఛాపురం:


మాట్లాడుతున్న రాజలక్ష్మి

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునేలా చూడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి సచివాలయ, వార్డు వలంటీర్లకు సూచించారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మంగళవారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంతవరకు ఎన్ని పరీక్షలు నిర్వహించారని హెల్త్ సెక్రటరీలకు అడిగి తెలుసుకున్నారు. ఈ నెల ఐదో తేదీన మున్సిపాలిటీ పరిధిలో జరగనున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోనేలా చూడాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ పాల్గొన్నారు.